తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

05-05-2024

ఆదివారం

మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

సంపుటి : 01 | సంచిక : 257 | పేజీలు : 8 | వెల : 4



జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

jayabherinews@gmail.com

jayabheridaily.com

+91 9391 544 889




# రైతుభరోసా పూర్తి చేస్తాం

- రైతుబంధు పూర్తిగా అమలు చేయకుంటే.. తాను ముక్కు నేలకు రాస్తా
- నెల 9న కెసిఆర్ అమరవీరుల స్థూపం వద్దకు రావాలి
- లేకుంటే కెసిఆర్ ముక్కు నేలకు రాయాలని రేవంత్ రెడ్డి సవాలు

**జయభేరి, కొత్తగూడెం మే 4:**

రైతు బంధుపై కెసిఆర్ కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ నెల 8వరకు రైతుబంధు వేస్తే.. కెసిఆర్ ముక్కు నేలకు రాయాలని అన్నారు. కొత్తగూడెంలో జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... ఈ నెల 8వ తేదీ నాటికి రైతుభరోసా పూర్తి చేస్తామని చెప్పారు.మొత్తం 69 మంది లక్షల రైతుల్లో ఇప్పటి వరకు 65 లక్షల మంది ఖాతాల్లో రైతబంధు డబ్బులు జమ చేశామని, నాలుగు లక్షల మందికీ ఈ నెల 8 వరకు పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 9న కెసిఆర్ అమరవీరుల స్థూపం వద్దకు రావాలని, రైతుబంధు పూర్తిగా అమలు చేయకుంటే.. తాను ముక్కు నేలకు రాస్తానని, లేకుంటే కెసిఆర్ ముక్కు నేలకు రాస్తావా అని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు.

# అవినీతి నాయకులంతా జైళ్లకు..!

- ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరిక



**జయభేరి, సిసయ్(జార్ఖండ్) మే 4:**

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అవినీతి శక్తుల ముసుగు తొలగించిందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. అనితీకి పాల్పడిన వారందరూ వచ్చే ఐదేళ్లలో చట్టపరంగా చర్యలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. లోహర్‌దాగా లోక్‌సభ నియోజకవర్గం పరిధి లోని సిసయ్‌లో శనివారం బిజెపి అభ్యర్థి సమీర్ ఓరాన్ తరఫున ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ పేరు ప్రస్తావించకుండా జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై విరుచుకుపడ్డారు. అవినీతిపరులకు మద్దతుగా కాంగ్రెస్, ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకులు ర్యాలీలు నిర్వహించారని ఆయన విమర్శించారు.జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి అవినీతికి పాల్పడి జైలు పాలయ్యారని ఆయన ఆరోపించారు. వచ్చే ఐదేళ్లలో అవినీతి చీడను అంతం చేయాలన్నదే

...మిగతాది 2 లో





# అమిత్ షాపై కేసు.. రాజాసింగ్ ఫైర్

**జయభేరి, హైదరాబాద్, మే 4:**

లంగాణలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ పొలిటికల్ హీట్ నెలకొంటోంది. ఓవైపు రాజకీయ పార్టీల నేతల విమర్శలు, ప్రతి విమర్శలు.. మరోవైపు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ప్రధాన నేతలపై ఈసీకి ఫిర్యాదులతో పాలిటిక్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవలే మాజీ సీఎం కేసీఆర్ పై సైతం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఆయన ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల నిషేధం విధించింది. తాజాగా, నిబంధనలు ఉల్లంఘించారని ఏకంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పైనే ఈసీ ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 1న పాతబస్తీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఈసీకి ఫిర్యాదు అందింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత తరఫున క్యాంపెయిన్ నిర్వహించిన సందర్భంలో ఆయన చిన్న పిల్లలతో ప్రచారం

...మిగతాది 2 లో



# ప్రతిపక్షంలో ప్రధాని అభ్యర్థి లేడు

**జయభేరి, సంగారెడ్డి:**

సంగారెడ్డిలో విశిష్ట సంపర్క అభియాన్ కార్యక్రమంలో మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ పాల్గొన్నారు. తమిళి సై మాట్లాడుతూ.. నేను తెలంగాణ గవర్నర్ గా ఉన్నప్పుడు నాకు తెలంగాణ ప్రజల మధ్య బీఆర్ఎస్ గ్యాప్ క్రియేట్ చేసింది. ఆయుష్మాన్ భారత్ పథకం తెలంగాణలో ప్రవేశపెట్టడానికి నేను కృషి చేస్తే బీఆర్ఎస్ సహకరించలేదు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలంగాణలో అమలు చేసి ప్రజలకు అందించాలనేదే నా లక్ష్యం. రాహుల గాంధీ ఎప్పుడు ఎక్కడి నుంచి పోటీ చేస్తాడో ఆయనకే తెలియదు. అసలు కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో వాళ్ళకే తెలియదని అన్నారు.

# కేసీఆర్ ప్రసంగాల్లో కనిపించని మార్క్



**జయభేరి, కరీంనగర్, మే 4:**

తెలంగాణలో బీజేపీకి అంతర్లీనంగా సపోర్ట్ చేస్తూ పైకి మాత్రం విమర్శలు గుప్పిస్తున్నారా కేసీఆర్? ఇటీవల కేసీఆర్ ప్రసంగాలలో ఆయన విమర్శలు చూస్తుంటే కాంగ్రెస్ కు దెబ్బకొడుతూ...బీజేపీని పైకి లేపాలని చూస్తున్నట్లుగా ఉందని రాజకీయ మేధావులు అంటున్నారు. గతంలోనూ కేసీఆర్ తెలంగాణలో కాంగ్రెస్ లేకుండా

...మిగతాది 2 లో



## మళ్లీ సమైక్య ఆంధ్ర అవుతుందేమో


# కాంగ్రెస్ వి పగలు.. ప్రతీకారాలే...

**జయభేరి, హైదరాబాద్, మే 4**

8 సీట్లలో బీజేపీ గెలిచేలా కాంగ్రెస్, 8 సీట్లలో కాంగ్రెస్ గెలిచేలా బీజేపీ ఒప్పందం చేశాయని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్యవాదులు అంటున్నారని..

...మిగతాది 2 లో

# భారీగా పట్టుబడుతున్న నగదు



**జయభేరి, హైదరాబాద్, మే 4**

తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటి వరకు పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతూనే ఉంది. అయితే కేవలం హైదరాబాద్ పరిధిలోనే భారీ మొత్తంలో డబ్బులు పట్టుబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు ఇతర రవాణా మార్గాల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి అన్ని జిల్లాల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు రూ.21 కోట్ల 85 లక్షల

...మిగతాది 2 లో



# దోస్త్.. అడ్మిషన్లు షురూ...

**జయభేరి, హైదరాబాద్, మే 4:**

తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి ఈ నోటిఫికేషన్ ను విడుదల చేశారు. మే 6వ తేదీ నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా.. మూడు విడతలలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.ఇంటర్ లో పాసైన విద్యార్థులు డిగ్రీలో

...మిగతాది 3 లో

# భారత్‌ను ప్రపంచ దేశాలలో తలెత్తుకునే విధంగా మలిచారు మోదీ

✍ జయభేరి, మేడ్చల్ :

సుచిత్ర, ఎమర్జింగ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఈటల రాజేందర్. మనం ఈ మధ్యనే 75 వసంతాల స్వతంత్ర్య దినోత్సవ ఉత్సవాలు జరుపుకున్నాం. ఈ 75 సంవత్సరాలను రెండుగా విడదీసి ఒక్కసారి ఆ రెండిటినీ పోల్చి చూడండి. ప్రధాని నరేంద్రమోదీకి పూర్వం భారత దేశం, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక భారత దేశం ఎలా ఉందో గమనించండి. ఈ 75 సంవత్సరాలలో దాదాపు 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే దేశాన్ని పరిపాలించింది. గతంలో భారత్ అంటే ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లే దేశంగా ఉండేది. ఆ బ్యాంకు అప్పిస్తే గానీ, భారత దేశంలో అభివృద్ధి లేదు. ఉద్యోగులకు జీతాలు లేవు. బంగారం తాకట్టు పెడితే గానీ అప్పు పుట్టేది కాదు. కానీ ఈ పదేళ్ల కాలాన్ని చూడండి. ఎక్కడా ప్రపంచ బ్యాంకు ప్రస్తావన లేదు. అప్పులు లేవు. మన దేశ ఆత్మాభిమానాన్ని ఏ దేశం వద్దా కుదవ పెట్టలేదు.



భారత్‌ను ప్రపంచ దేశాలలో తలెత్తుకునే విధంగా మలిచారు మోదీ. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, పాలస్తీనా, ఇజ్రాయిల్ యుద్ధంలో కానీ భారత్ అభిప్రాయాలను ప్రపంచ దేశాలు గౌరవించాయి. ఉక్రెయిన్ యుద్ధ కాలంలో రష్యా నుండి చమురు కొనుగోలు విషయంలో, ఇరాన్ నుండి గ్యాస్ కొనుగోలు విషయంలో అమెరికా ఆంక్షలు పెట్టినా, దేశ ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యమని ప్రధాని మోదీ వాటిని పాటించలేదు. ఆయా దేశాల నుండి మనకు కావలసిన వస్తువులను ధైర్యంగా దిగుమతులు చేసుకున్న ధైర్యశాలి మోదీ. భారతదేశానికి ప్రత్యేక విదేశీ విధానం ఉందని ప్రపంచానికి చాటి చెప్పారు. మన ఆంతరంగిక వ్యవహారాలలో ఇతర దేశాల జోక్యం సహించబోయేది లేదని సున్నితంగానే ప్రధాని వారికి వివరించారు. ప్రధాని మోదీకి నేడు ఏ దేశానికి వెళ్లినా బ్రహ్మరథం పలుకుతున్నారు. అమెరికా పార్లమెంటులో మోదీ మాట్లాడుతుంటే ఆ సభ్యులు లేచి మోదీ మోదీ అంటూ చప్పట్లు కొట్టారంటే మనం అర్థం చేసుకోవచ్చు



వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలోనే కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావనకు తెచ్చారు. నేడు కాశ్మీర్ కూడా భారత్‌లో అంతర్భాగమేనని, అక్కడి ప్రజలు కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవాలని ప్రధాని మోదీ భావించారు. కాశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే 370 ఆర్టికల్‌ను రద్దు చేసి, భారత్‌లో కలిపారు. అక్కడ టెర్రరిస్టులకు వణుకు పుట్టించారు. వేర్పాటు వాదాన్ని సహించేది లేదని ప్రకటించారు. ప్రత్యేక ఖలిస్తాన్ ఉద్యమాన్ని నీరుగార్చారు. ఈ సంఘటనలన్నీ గమనించి, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలు కూడా భారతదేశంలో కలిసిపోవాలని కోరుకుంటున్నారు. భారత ప్రతిష్టను మసకబారే ప్రయత్నం చేస్తున్న అంతర్గత శత్రువులను గమనించాలి. మోదీకి వ్యతిరేకంగా శక్తులు కూడగట్టుకుంటున్నవారిని గమనించాలి. బయట నుండి సహకారం తీసుకుంటూ వారు దాడులు చేస్తారు. ప్రధాని మోదీకి పవర్ కోసం పాలిటిక్స్ చేయవలసిన అవసరం లేదు. ఆయనకు మళ్లీ ప్రధాని కావాలనే కోరిక లేదు. ఆయన పరిపాలన చూసిన ప్రజలకే ఆయనను మళ్లీ ప్రధానిగా గెలిపించుకోవాలని, దేశం మరింత పురోగతి సాధించాలని అనిపిస్తోంది. అందుకే ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఇవి పార్టీలు, కార్యకర్తలు చెప్పిన మాట కాదు. ప్రజల మనస్సులలో నుండి వచ్చిన మాటలు. చరిత్రను మార్చే శక్తి ప్రజలకు మాత్రమే ఉంటుంది. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ సర్పంచ్ మొదలుకొని, దేశప్రధాని వరకూ ప్రజలే ఎన్నుకుంటారు కాబట్టి, వారు కోరుకున్న ప్రభుత్వమే ఏర్పాటు అవుతుంది. ఒక వర్గం ప్రజలకు మామూలుగా రాజకీయాలంటే ఇష్టం ఉండదు. వారు రాజకీయాలకు దూరంగా వారి వ్యాపార, ఉద్యోగాలలో బిజీగా ఉంటారు. కానీ ఈ ఎన్నికల సమయంలో వారు కూడా చైతన్యవంతంగా ఉంటున్నారు. వారు కూడా మరోసారి ప్రధాని మోదీని ఎన్నుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. పదేళ్ల పాలన చూసిన తర్వాత మళ్లీ అబ్ కీ బార్ చార్ సౌ పార్ అంటూ 400 పార్లమెంట్ సీట్లు బీజేపీకి సాధించాలని ప్రజలే కోరుకుంటున్నారు. ప్రధాని మోదీ రాజకీయ నాయకులంటే.. ప్రజలకు గౌరవం పెంచారు. డబ్బున్న వాడే ఎమ్మెల్యే, ఎంపీ అనే ధనస్వామ్య వ్యవస్థకు స్వస్తి చెప్పి నిజమైన నాయకులను, మంచి చేసే వారిని ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. నన్ను ఆశీర్వదించి, మల్కాజిగిరిని కూడా 400 బీజేపీ ఎంపీ స్థానాలలో ఒకటిగా నిలబెట్టాలని కోరుకుంటున్నాను.



## స్వామి వారికి ప్రత్యేక పూజలు

✍ జయభేరి, కాప్రా :

శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా సుదర్శన నరసింహయాగం ప్రారంభమైంది. ఈ నాలుగు రోజులు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం, కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

## మల్కాజిగిరి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలి



✍ జయభేరి, జవహర్ నగర్ :

జవహర్ నగర్ మహిళా సమ్మేళనం సమావేశంలో టీపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మెట్టు ఆశా కుమారి, సీనియర్ నాయకులు మెట్టు వెంకన్న ఆధ్వర్యంలో రోడ్ షో, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు ఆల్ ఇండియా కాంగ్రెస్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అనిల్ థామస్, నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు. జవహర్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## దోస్త్.. అడ్మిషన్లు షురూ...

చేరేందుకు దోస్త్ అధికారిక వెబ్ సైట్ https://dost.cgg.gov.in/ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1000కి పైగా కాలేజీల్లో ఈ ఏడాది నాలుగున్నర లక్షల డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ మే 6వ తేదీ నుంచి 25 వరకూ నిర్వహించనున్నారు. విద్యార్థులు రూ.200 ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు, జూన్ 3న తొలిదశ సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 4 నుంచి 10లోగా విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టు చేసేందుకు అవకాశం కల్పించారు. సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ జూన్ 4 నుంచి 13 వరకు నిర్వహిస్తారు. రెండోదశలో అప్లై చేసుకునే విద్యార్థులు రూ.400 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 4 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లు, 18న సీట్ల కేటాయింపులు చేపడుతారు. జూన్ 19 నుంచి 24 వరకు స్టూడెంట్స్ సెల్ఫ్ రిపోర్టు చేయాల్సి ఉంటుంది. థర్డ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు జూన్ 19 నుంచి 25 వరకూ జరుగుతాయి. రూ.400 ఫీజుతో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జూన్ 29న సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 8 నుంచి విద్యార్థులకు డిగ్రీ తరగతులు ప్రారంభమవుతాయి.

## రోహిత్ వేముల కేసును పునర్విచారించాలి

- రోహిత్ వేముల సంస్థాగత హత్యపై నిష్పాక్షిక దర్యాప్తు చేయాలి
- AISF తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

✍ జయభేరి, హైదరాబాద్ :



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుల వివక్షకు గురై, సంస్థాగత హత్య చేయబడ్డ రోహిత్ వేముల కేసును పునర్విచారించాలని AISF తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. రోహిత్ వేముల ఎస్సీ కాదంటూ పోలీసులు హైకోర్టుకు నివేదిక సమర్పించి, కేసును మూసివేయడాన్ని AISF ఖండిస్తోంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం విద్యా కాషాయీకరణ చేపట్టాయి, ఆ ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రోహిత్ తీవ్ర కుల వివక్షకు గురై యూనివర్సిటీ అధికారుల వేధింపులతో సంస్థాగత హత్యకు గురయ్యాడు. ఇన్ని సంవత్సరాలు గడిచినా రోహిత్ కుటుంబంతో పాటు విద్యార్థి లోకం తమకు న్యాయం జరుగుతుందని ఆశించారు. కానీ పోలీసుల తీరుతో యావత్తు విద్యార్థి లోకం నిరాశ నిస్పృహలకు లోనైంది. నాడు ఆందోళనలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో వుంది. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోహిత్ వేముల కేసును పునర్విచారణ చేపట్టి, నిష్పాక్షపాతంగా వ్యవహరించాలని AISF డిమాండ్ చేస్తోంది. బాధ్యులపై చర్యలు తీసుకోని, రోహిత్ వేముల చట్టాన్ని అమలు చేయాలని కోరుతోంది.

## నిర్మాతకు టోకరా

- నిందితుడికోసం గాలింపు

✍ జయభేరి, హైదరాబాద్:


సినిమాలో ఒక్క చాన్స్'.. అంటూ వచ్చిన ఓ యువకుడు నిర్మాతకు టోకరా వేసి బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకృష్ణానగర్లో నివాసముంటున్న టంగుటూరి ఎల్లలుబాబు భావేశ్ ప్రొడక్షన్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థ నడిపిస్తున్నాడు. గతేడాది సాయికుమార్ ప్రధాన పాత్రధారిగా 'నాతో నేను' అనే సినిమా తీశారు. ఇటీవల కొత్త సినిమాలో నటీనటుల కోసం చూస్తున్నారు. కాగా, శ్రీకాంత్ అనే యువకుడు ఇటీవల నిర్మాత ఎల్లలు బాబు వద్దకు వచ్చి.. సినిమాల్లో చాన్స్ ఇప్పించాలని కోరాడు. రెండుమూడు సార్లు ఆఫీసుకు రావడంతో త్వరలోనే ఆడిషన్స్ పెట్టిస్తానంటూ చెప్పారు. ఇదే క్రమంలో ఈ నెల 1న ఆడిషన్స్ కోసం రావాలంటూ చెప్పడంతో నిర్మాత బాబు వద్దకు వచ్చిన శ్రీకాంత్ రెండు గంటల పాటు తనలోని నటనా కౌశల్యాన్ని ప్రదర్శించాడు. తనకు ఒక్క చాన్స్ ఇస్తే మంచి నటుడిగా ఎదుగుతానంటూ నిర్మాతను మాటల్లో పెట్టాడు.

మధ్యాహ్నం దాటడంతో పక్కనే ఉన్న రెస్టారెంట్కు వెళ్లి భోజనం తీసుకురావాలంటూ నిర్మాత బాబుకు సూచించాడు. శ్రీకాంత్ బయటకు వెళ్లి భోజనంతో పాటు మద్యం తీసుకువచ్చాడు. అభిమానంతో మద్యం తీసుకువచ్చానంటూ మాటల్లో పెట్టి విపరీతంగా తాగించాడు. మద్యం మత్తులో నిద్రలోకి జారుకున్న ఎల్లలు బాబు మెడలో ఉన్న 10 తులాల బంగారు గొలుసు, 3 ఉంగరాలు, ఖరీదైన రాడో వాచీతో పాటు సొరుగులో ఉన్న రూ.50వేల నగదును తస్కరించి ఆఫీసు బయట గడియ పెట్టి ఉడాయించాడు. రాత్రయ్యాక నిద్రలోంచి లేచి చూసుకోగా.. తన బంగారంతో పాటు ఇతర వస్తువులు చోరీ అయినట్లు గుర్తించిన నిర్మాత బాబు తన కుమారుడికి ఫోన్ చేసి విషయాన్ని వివరించాడు. శుక్రవారం నిర్మాత బాబు కుమారుడు టంగుటూరి ప్రవీణ్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 420, 380 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు శ్రీకాంత్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.


## ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో భారీ చేరికలు


- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, దేవరకొండ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

✍ జయభేరి, దేవరకొండ :



దేవరకొండ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్ గౌడ్, దేవరకొండ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే బాలునాయక్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి వచ్చిన ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, దేవరకొండ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ తో పాటు కౌన్సిలర్, మార్కెట్ డైరెక్టర్ బురాన్ మాజీ సర్పంచులకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోసం దేశంలోని అన్నివర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకు వచ్చేంత వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి చేయి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి పార్లమెంటుకు పంపాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వారిని, పాత కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ దేవరకొండ నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటినీ పూర్తిచేసి నియోజకవర్గం మొత్తం సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. ఆగష్టు 15 లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతునందని, టిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు ఎవరూ పట్టించుకోవద్దని అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు.






మేడ్చల్ నియోజకవర్గం, కీసర మండలం, చీర్యాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిని శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి, నియోజవర్గ ఇన్చార్జి శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, ఎంపీపీ శ్రీమతి ఇందిరా లక్ష్మీనారాయణ, కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

✍ కీసర, మేడిపల్లి







మూతి ముడుచుకుంటే వచ్చేదేం లేదు

# ప్రతిరోజూ నవ్వండి.. నవ్వించండి.. ఎక్కువకాలం జీవిస్తారు

నవ్వు దేవుడిచ్చిన వరం. మూతి ముడుచుకొని కూర్చోవడం వల్ల ఆరోగ్యానికి జరిగే మేలు ఏమీ లేదు. ప్రతిరోజూ కనీసం అరగంటైనా నవ్వండి. జీవితకాలం పెరుగుతుంది.

నవ్వు ఒక మెడిసిన్. ఎన్ని మందులు వాడినా పోని మానసిక రోగాలు.. నవ్వుతో పోతాయి. అందుకే ప్రతిరోజూ నవ్వమని చెబుతూ ఉంటారు వైద్యులు. అసూయ, పగ, కోపంతో రగిలిపోయే కన్నా... నవ్వుల్లో మునిగి తేలండి. ఈ ప్రపంచం మరింత అందంగా కనిపిస్తుంది. నవ్వు గొప్పతనాన్ని తెలియజేయడం కోసమే ప్రతి ఏటా ప్రపంచ నవ్వుల దినోత్సవం మే నెలలో వచ్చే మొదటి ఆదివారం నాడు నిర్వహించుకుంటారు. నవ్వుకు వైద్యం చేసే లక్షణాలు ఎక్కువ. నవ్వుతూ ఉంటే మీ జీవితకాలం కూడా పెరుగుతూ ఉంటుంది. నవ్వు ప్రయోజనాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

**ఎప్పుడు మొదలైంది?**

ప్రపంచ నవ్వుల దినోత్సవం 1998లో మొదలైంది. ముంబైకి చెందిన డాక్టర్ మదన్ కటారియా నవ్వుల క్లబ్ ను స్థాపించి ఈ దినోత్సవానికి పునాది వేశారు. అప్పటి నుంచి ప్రతి ఏటా మీలో వచ్చే మొదటి ఆదివారం ఈ నవ్వుల దినోత్సవం నిర్వహించుకుంటున్నారు.

ప్రపంచ నవ్వుల దినోత్సవం ఉద్దేశం ఒకటే. ప్రతి వ్యక్తి నవ్వుతూ, నవ్విస్తూ జీవించాలి. అప్పుడే వారి మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం చక్కగా ఉంటుంది. అలాగే వారి జీవన కాలం కూడా పెరుగుతుంది. నవ్వులో వైద్యం చేసే లక్షణాలు అధికంగా ఉంటాయి. ఈ విషయాలన్నింటిపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా నవ్వుల దినోత్సవం నిర్వహించుకుంటున్నారు.

**నవ్వు వల్ల కలిగే ప్రయోజనాలు**

రోజులో కనీసం నాలుగైదు సార్లు అయినా సంతోషంగా నవ్వాలి. అలా నవ్వడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. మీరు ఎన్నో వ్యాధుల బారిన పడే అవకాశం కూడా తగ్గుతుంది. నవ్వడం వల్ల ఆనందాన్ని ఇచ్చే హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. అడ్రినలిన్, కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లను అణిచివేస్తాయి. ఇలా చేయడం వల్ల శరీరంలో ఉన్న నొప్పులు కూడా తగ్గుతాయి. ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. శరీరంలోని అవయవాలు చురుగ్గా పనిచేయడం మొదలుపెడతాయి. నిరాశ, ఒత్తిడి, ఆందోళన వంటి ఆరోగ్య సమస్యలు ఇప్పుడు ఆధునిక కాలంలో అధికంగా వస్తున్నాయి. వీటన్నింటికీ చెక్ పెట్టే శక్తి నవ్వుకే ఉంది. సానుకూల భావోద్వేగాలు కలగాలంటే మీరు ఎంతగా నవ్వితే అంత మంచిది. నవ్వడం, ఒకరిని ఆనందంగా కౌగిలించుకోవడం అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయి. మానసికంగా ఉన్న అవసరాలను తొలగిస్తాయి. మీ శారీరక సామర్థ్యాన్ని కూడా పెంచుతాయి.

నవ్వు మిమ్మల్ని ఉత్సాహపరిచి మీలో కొత్త ఆశలను రేకెత్తిస్తుంది. మిమ్మల్ని స్థిరంగా, ఏకాగ్రతగా, శ్రద్ధగా ప్రతి పనిని చేసేలా ప్రోత్సహిస్తుంది. నవ్వడం వల్ల వైద్యుడు వద్దకు వెళ్లే అవకాశాలు కూడా తగ్గుతాయి. కాబట్టి ప్రతిరోజూ కనీసం అరగంట పాటైనా బిగ్గరగా నవ్వడం నేర్చుకోండి.





రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) జూలు విదిల్చింది. సీజన్ ప్రథమార్ధంలో వరుస ఓటములతో కుదేలైన బెంగళూరు..కీలకమైన ద్వితీయార్ధంలో అదరగొడుతున్నది. ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకోవాలన్న కసితో ఉన్న ఆర్‌సీబీ..ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగుతున్నది. చిన్నస్వామి స్టేడియంలో ఆసక్తికరంగా సాగిన పోరులో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేస్తూ హ్యాట్రిక్ విజయాలను ఖాతాలో వేసుకుంది. సిరాజ్, దయాల్, వైశాక్ విజృంభణతో గుజరాత్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేసిన ఆర్‌సీబీ..డుప్లెసిస్, విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌తో కచ్చితంగా గెలువాల్సిన మ్యాచ్‌లో సత్తాచాటింది. ఫలితంగా నాలుగో విజయంతో ఏడో స్థానానికి ఎగబాకింది.

# ప్లేఆఫ్స్ దిశగా.. రేసులోనే ఆర్‌సీబీ

గుజరాత్ టైటాన్స్‌పై భారీ గెలుపు

సిరాజ్, డుప్లెసిస్ విజృంభణ

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. ప్లేఆఫ్స్ రేసులో నిలువాలంటే ప్రతీ మ్యాచ్ కీలకమైన తరుణంలో ఆర్‌సీబీ ప్రాణాలు పెట్టి పోరాడుతున్నది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 4 వికెట్ల తేడాతో(38 బంతులు మిగిలుండగానే) గుజరాత్‌పై ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. తొలుత సిరాజ్(2/29), యశ్ దయాల్(2/21), విజయ్‌కుమార్ వైశాక్(2/23) ధాటికి గుజరాత్ 19.3 ఓవర్లలో 147 పరుగులకు పరిమితమైంది. ఓపెనర్లు సాహా(1), శుభ్‌మన్‌గిల్(2) సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరిగారు. షారుఖ్‌ఖాన్(37), రాహుల్ తెవాటియా(35) జట్టును ఆదుకున్నారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బెంగళూరు 13.4 ఓవర్లలో 152/6 స్కోరు చేసింది. డుప్లెసిస్(23 బంతుల్లో 64, 10ఫోర్లు, 3 సిక్స్‌లు), కోహ్లీ(42) రాణించారు. అయితే జోష్ లిటిల్(4/45) ధాటికి ఒక దశలో ఆర్‌సీబీ 117 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో దినేశ్ కార్తీక్(21 నాటౌట్), స్వప్నిల్ సింగ్(15 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. తన స్వింగ్ బౌలింగ్‌తో గుజరాత్‌ను కట్టడి చేయడంలో కీలకమైన సిరాజ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. వరుసగా మూడో ఓటమితో గుజరాత్ తొమ్మిదో స్థానానికి పడిపోయి ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత క్లిష్టం చేసుకుంది.

స్వల్ప లక్ష్యఛేదనలో ఆర్‌సీబీకి అదిరిపోయే ఆరంభం దక్కింది. మోహిత్‌శర్మ ఇన్నింగ్స్ తొలి ఓవర్లో కోహ్లీ రెండు భారీ సిక్స్‌లతో 14 పరుగులు వస్తే...లిటిల్ రెండో ఓవర్లో డుప్లెసిస్ సిక్స్, మూడు ఫోర్లతో 20 పరుగులు పిండుకున్నాడు. మోహిత్‌ను మరోమారు అరుసుకుంటూ డుప్లెసిస్ నాలుగు ఫోర్లతో విజృంభించడంతో 18 పరుగులు వచ్చిపడ్డాయి. ఈ క్రమంలో 18 బంతుల్లో అర్ధ సెంచరీ మార్క్ అందుకున్న డుప్లెసిస్‌ను లిటిల్ ఔట్ చేశాడు. అయితే లిటిల్ ధాటికి 18 పరుగుల తేడాతో జాక్స్(1), పాటిదార్(2), మ్యాక్స్‌వెల్(4), గ్రీన్(1) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఓటమి కోరల్లో చిక్కుకున్న ఆర్‌సీబీని..స్వప్నిల్‌తో కలిసి కార్తీక్ ఒడ్డున పడేశాడు.

మొదట టాస్ గెలిచిన ఆర్‌సీబీ కెప్టెన్ డుప్లెసిస్.. గుజరాత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబడుతూ సిరాజ్ తన తొలి ఓవర్‌లోనే సాహాను ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికాడు. ఆ తర్వాత తిరిగి బౌలింగ్‌కు వచ్చిన సిరాజ్ ఈసారి గిల్ పనిపట్టాడు. సిరాజ్ బంతిని సరిగ్గా అర్థం చేసుకోని గిల్..విజయ్‌కుమార్‌కు క్యాచ్ ఇచ్చి రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన గ్రీన్..సుదర్శన్(6)ను మూడో వికెట్‌గా పెవిలియన్ పంపాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి టైటాన్స్ 23 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది.

ఈ సీజన్‌లో అత్యల్ప ప్లేఆఫ్స్ స్కోరుగా ఇది నమోదైంది. ఈ దశలో మిల్లర్, షారుఖ్‌ఖాన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరు కలిసి బెంగళూరు బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరుబోర్డుకు కీలక పరుగులు జతచేశారు. అయితే ఏడు పరుగుల తేడాతో వీరిద్దరు ఔట్ కావడంతో గుజరాత్‌కు మళ్లీ కష్టాలు ఎదురయ్యాయి. ఆఖర్లో తెవాటియా, రషీద్‌ఖాన్(18), శంకర్(10)కీలక పరుగులు జతకలిపారు.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 19.3 ఓవర్లలో 147 ఆలౌట్ (షారుఖ్ 37, తెవాటియా 35, సిరాజ్ 2/29, దయాల్ 2/21),

బెంగళూరు: 13.4 ఓవర్లలో 152/6(డుప్లెసిస్ 64, కోహ్లీ 42, లిటిల్ 4/45, నూర్ అహ్మద్ 2/23)



# యవ్వనంగా కనిపించేందుకు కలబంద

అందంగా కనిపించేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేస్తాం. అయితే కలబంద, వేప ఫేస్ ప్యాక్ ఉపయోగించండి. మీ అందాన్ని కాపాడుకోండి.

సౌందర్య సంరక్షణ మీ చర్మాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. మీకు తరచుగా ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారం వెతుక్కోవడానికి శ్రద్ధ చూపలేం. ఎక్కువగా సమయం కేటాయించలేం. చాలా మంది అందం కోసం అనేక ప్రయత్నాలు చేసి చేసి విసిగిపోతారు. అనేక చర్మ సమస్యల నుండి బయటపడటానికి, అందం కోసం మనం సహజ పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇది స్కిన్ టోన్ ను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దానికోసం కలబంద, వేపను ఉపయోగించండి. కలబంద, వేప వాడడం వల్ల చర్మంలో వచ్చే మార్పులు తక్కువేమీ కాదు. గ్లోయింగ్ స్కిన్ పొందడానికి మనం ఎన్నో మార్గాలు వెతుకుతున్నా కలబంద, వేప మిశ్రమం దీనికి పరిష్కారం. ఇది చర్మానికి అనేక విధాలుగా సహాయపడుతుంది. దీని వల్ల చర్మంలో ఎలాంటి మార్పులు వస్తాయో చూద్దాం. చర్మ సంరక్షణ విషయంలో కలబంద గొప్ప మార్పులను చేస్తుంది. ఇది మీ చర్మంలో చేసే మార్పు చిన్నది కాదు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అనేది వాస్తవం. కలబందను మీకు నచ్చినట్టుగా వాడుకోవచ్చు. మాయిశ్చరైజింగ్, పొడి చర్మాన్ని నయం చేయడం, మొటిమలను నియంత్రించడం, మొటిమల మచ్చలను తగ్గించడం కోసం కలబందను క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఇది క్లెన్సర్లు, మాయిశ్చరైజర్లు, సీరమ్స్, జెల్, మాస్క్‌లలో ఉపయోగించబడుతుంది.

కలబందతోపాటుగా వేప మేలు చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది మొటిమల మచ్చలను పూర్తిగా తొలగిస్తుంది. దీనితో పాటు, ఇది అన్ని చర్మ సమస్యలను పరిష్కరించడంలో కూడా సహాయపడుతుంది. వేప, కలబంద మిశ్రమాన్ని ఉపయోగించడం వల్ల చర్మంపై వచ్చే మార్పు చిన్నదేమీ కాదు. ఈ మిశ్రమాన్ని చర్మానికి ఎలా ఉపయోగించాలో చూద్దాం.

కలబందను చర్మ సంరక్షణకు ఉపయోగించినప్పుడు, దాని వల్ల చర్మంలో ఎన్నో మార్పులు వస్తాయి. అయితే దీన్ని చర్మానికి ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకోవాలి. అందుకు కొద్దిగా కలబంద, కొద్దిగా వేప ఆకుల పొడిని బాగా కలుపుకోవచ్చు. దీన్ని పేస్టులా చేసి ఫ్రిజ్‌లో పెట్టి తర్వాత ముఖానికి రాసుకోవచ్చు. రాత్రిపూట మీ ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, మీ ముఖంపై కలబంద, వేప మిశ్రమాన్ని అప్లై చేయండి.

పదిహేను నిమిషాల తర్వాత కడిగేయవచ్చు. సాధారణ మాయిశ్చరైజర్ వాడండి. దీన్ని ఉపయోగించడం వల్ల చర్మంలో మంచి మార్పులు వస్తాయి. మీరు కనీసం వారానికి రెండుసార్లు ఈ మాస్క్‌ను ఉపయోగించవచ్చు.

ఈ ఫేస్ ప్యాక్ ఉపయోగిస్తే మీరు మార్పును గమనించవచ్చు. మీ బుగ్గలు చూస్తే మార్పు కనిపిస్తుంది. చర్మం చాలా మృదువుగా మారుతుంది. అంతేకాదు చర్మంలో వచ్చే మార్పు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. ఈ మిశ్రమం మీ చర్మ రంధ్రాల పరిమాణాన్ని తగ్గించడంలో, మీ చర్మాన్ని క్లియర్‌గా, మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

అయితే మీరు మార్కెట్లో దొరికే వేప పొడి కాకుండా.. ఇంట్లోనే తయారుచేసుకోవడం ఇంకా మంచిది. కొన్ని వేప ఆకులను తీసుకొచ్చి ఎండ బెట్టండి. తర్వాత వాడిని గ్రైండ్ చేసుకోండి. ఇవి సహజంగా ఉంటాయి. ఇందులో కలబంద జెల్ కలిపి తర్వాత మిక్సీ పట్టాలి. సహజంగా తయారు చేసే ఈ మిశ్రమంతో మీ ముఖం మెరిసిపోతుంది. అందంగా కనిపిస్తారు. మీకు అలెర్జీలాంటి సమస్యలు ఉంటే మాత్రం నిపుణుల సలహా మేరకే ఈ ఫేస్ ప్యాక్ ప్రయత్నించండి.

# మూవీభేరి



## శూర్పణఖ పాత్రకైనా రెడీ

భారీ ప్రాజెక్టులు, ప్రతిష్ఠాత్మక చిత్రాలలో భాగం కావాలని నటీనటులు కోరుకుంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో 'రామాయణ్' సినిమా హాట్ టాపిక్‌గా మారింది. భారీ బడ్జెట్, భారీ తారాగణంతో తెరకెక్కనున్న ఈ సినిమాలో నటిస్తున్న వారి గురించి రోజుకో వార్త బయటికి వస్తున్నది. ఈ క్రమంలో 2000 సంవత్సరంలో మిస్ యూనివర్స్ కిరీటాన్ని సొంతం చేసుకున్న లారా దత్తా ఈ సినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నట్టు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వార్తలపై.. "'రామాయణ్' లాంటి సినిమాలో భాగం కావాలని ఎవరైనా కోరుకుంటారు. అయితే, ఇందులో నటించాలని ఇప్పటివరకు నన్ను ఎవరూ సంప్రదించలేదు. అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను. రామాయణ్‌లో కైకేయి పాత్ర నేను చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో నటించే అవకాశం వస్తే శూర్పణఖ, మండోదరి పాత్రలు చేయడానికైనా రెడీ. ఈ మూడు క్యారెక్టర్లలో దేనికైనా నేను న్యాయం చేస్తాను' అని చెప్పింది లారా దత్తా.



## అమ్మ మాట ఇప్పటికీ మరిచిపోలేదు

కథానాయికగా 21ఏళ్ల కెరీర్ త్రిషది. కథానాయికల్లో ఇంత లాంగ్విటీ చాలా అరుదు. ప్రస్తుతం ఈ చెన్నయ్ చందమామ చేతిలో అయిదు సినిమాలున్నాయి. అందులో మెగాస్టార్‌తో చేస్తున్న 'విశ్వంభర' ఒకటైతే, కమల్‌హాసన్‌తో చేస్తున్న 'థగ్‌లైఫ్' ఇంకొకటి. అలాగే, మోహన్‌లాల్‌తో 'రామ్', అజిత్‌తో 'విదా ముయార్చి', టోవినో థామస్‌తో 'ఐడెంటిటీ' చిత్రాల్లో నటిస్తూ బిజీబిజీగా ఉన్నది త్రిష. మే4న ఆమె పుట్టినరోజు. ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభానికి ముందు అమ్మ చెప్పిన మాటలను గుర్తు చేసుకుంది త్రిష. 'అసలు నా లక్ష్యం వేరు. నటిని కావాలని ఎప్పుడూ అనుకోలేదు. మనం ఒకటి తలిస్తే దైవం మరొకటి తలుస్తుంది. నా విషయంలోనూ అదే జరిగింది. హైస్కూల్ రోజుల్లో క్రిమినల్ సైకాలజీ చదవాలని కలలు కనేదాన్ని. లాయర్ కావాలనేది నా ఆకాంక్ష. అయితే అనుకోకుండా పదహారేళ్ల వయసులోనే 'మిస్ చెన్నయ్' అయ్యాను. ఆ తర్వాత 'మిస్ ఇండియా' పోటీల్లోనూ పాల్గొన్నాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఉండే కిక్ ఆ రెండింటివల్ల తెలిసొచ్చింది. నిదానంగా మోడలింగ్‌పై ఆసక్తి పెరిగింది. ఈ క్రమంలోనే కొన్ని యాడ్ ఫిల్మ్స్‌లో కూడా నటించాను. అప్పడే 'జోడీ'లో సిమ్రాన్ ఫ్రెండ్‌గా నటించే అవకాశం వచ్చింది. కేవలం పాకెట్ మనీ కోసం చేశాను. వెంటనే ఆఫర్లు రావడం మొదలైంది. నటించడానికి నాన్న ఓకే చెప్పినా.. అమ్మ మాత్రం 'నో' అన్నది. బతిమాలో, అలిగో ఎలాగొలా ఒప్పించాను. అప్పుడు అమ్మ చెప్పిన మాట నాకింకా గుర్తు.. 'చూడూ.. నువ్వు బాధల్లేకుండా పెరిగావ్. కానీ సినిమాలంటే అన్నీ ఎత్తుపల్లాలే ఉంటాయి. తట్టుకోగలగాలి. రెండేళ్లు ప్రయత్నించు. నీ వల్ల కాకపోతే.. వచ్చి బుద్ధిగా చదువుకో..' అని చెప్పింది. సరే అని కథలు విన్నాను. విజయాలు సాధించా.. సాధిస్తూనే ఉన్నా.' అంటూ అందంగా నవ్వేసింది త్రిష.



## పుట్టినరోజున తారక్ కొత్త సినిమా..

'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత తారక్ నిర్ణయాలు ఆసక్తికరంగా ఉంటున్నాయి. మారిన ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా అడుగులేస్తున్నారాయన. ప్రస్తుతం 'దేవర' షూటింగ్‌లో తారక్ బిజీ. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఆ చిత్రం తొలి భాగం అక్టోబర్‌లో విడుదల కానుంది. అలాగే బాలీవుడ్ 'వార్2'లో కూడా తారక్ భాగమయ్యారు. ఇందులో హృతిక్‌తో ఢీకొట్టనున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది రానుంది. ఈ రెండింటి తర్వాత ప్రశాంత్‌నీల్ సినిమా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఆ సినిమా అప్‌డేట్‌పై ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చింది. జూనియర్ ఎన్టీయార్ పుట్టినరోజైన మే 20న ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ రానుంది. అదే రోజున టైటిల్‌ని కూడా ప్రకటిస్తారని తెలుస్తున్నది. మైత్రీ మూవీమేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కేజీఫ్ ఫ్రాంచైజీ, సలార్ చిత్రాలను మించే పవర్‌ఫుల్ సబ్జెక్ట్‌తో ప్రశాంత్‌నీల్ ఈ సినిమా తీయనున్నట్టు విశ్వసనీయ సమాచారం.

# మెరుపుల మరకలు..

## ఓటీటీలో సంచలనం సృష్టిస్తున్న హీరామండీ



చారిత్రక నేపథ్యం ఉన్న సినిమాలను తెరకెక్కించడంలో నిష్ణాతుడు సంజయ్ లీలా భన్సాలీ. ఆయన మొదటిసారి నిర్మించిన వెబ్‌సిరీస్ 'హీరామండీ' ఇప్పుడు ఓటీటీలో సంచలనం సృష్టిస్తున్నది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ సిరీస్ టాప్ 10లో దూసుకుపోతున్నది. హిందీతోపాటు కన్నడ, మలయాళం, తమిళ, తెలుగు భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతున్నది. స్వాతంత్ర్యానికి ముందు లాహోర్‌లోని హీరామండి (వేశ్యావాటిక)లో జరిగిన పలు సంఘటనల ప్రకారం ఈ సిరీస్ నిర్మించారు. ఇక కథలోకి వెళ్తే... హీరామండీలో ఉన్న షాహీ మహల్‌కు మల్లికా జాన్ (మనీషా కొయిరాలా) పెద్ద దిక్కు. బిబోజాన్ (అదితిరావు హైదరీ), ఆలంజేబు (షర్మిన్ సెగల్) ఆమె కూతుళ్లు, వహీదా (సంజీదా షేక్) సోదరి.
అదే ప్రాంతంలోని ఖ్వాభాగ్ మహల్‌కు పెద్ద ఫరీదాన్ (సోనాక్షి సిన్హా). కొన్ని సంఘటనల కారణంగా మల్లికా జాన్, ఫరీదాన్ మధ్య శత్రుత్వం ఏర్పడుతుంది. బ్రిటిష్‌వాళ్లతో సత్సంబంధాలు కలిగి ఉన్న వలీసాహెబ్ (ఫర్దీన్‌ఖాన్)తో పరిచయం పెంచుకుంటుంది బిబోజాన్. స్వాతంత్ర్య పోరాటంలో గూఢచారిగా పనిచేసే బిబోజాన్.. వలీసాహెబ్ దగ్గర నుంచి రహస్యాలను తెలుసుకుంటూ ఉంటుంది. ఆమె గూఢచారి అని తెలిసిన తర్వాత బ్రిటిష్‌వాళ్లు బిబోజాన్‌ను ఏం చేశారు? షాహీ మహల్ చేజిక్కించుకోవడానికి ఫరీదాన్ ఎలాంటి కుట్రలు చేసింది? వాటిని మల్లికా జాన్ ఎలా ఎదుర్కొన్నది? తదితర విషయాలు తెలియాలంటే ఈ సిరీస్ చూడాల్సిందే. ఎనిమిది ఎపిసోడ్లుగా నిర్మించిన ఈ వెబ్‌సిరీస్ వారాంతంలో చూసేందుకు మంచి ఆప్షన్.
హీరామండీ ద డైమండ్ బజార్, నెట్‌ఫ్లిక్స్: మే 1, తారాగణం: మనీషా కొయిరాలా, అదితిరావు హైదరీ, సోనాక్షి సిన్హా తదితరులు. దర్శకత్వం: సంజయ్ లీలా భన్సాలీ



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com